


మంగళవారం 14 అక్టోబర్ 2025 పేజీలు : 10

# ప్రమాదాలు జరిగితే కానీ స్పందించరా..



- ఎన్ఎచ్ 161 పై రోడ్డుకి ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో వాహనదారుల ఇక్కట్లు
- ప్రజావాణిలో సమస్య పరిష్కారానికై పరిసర గ్రామస్తుల ఫిర్యాదు
- ఆర్ అండ్ బి అధికారుల మొద్దు నిద్రపై ప్రయాణీకుల అసహనం
- సమస్య పరిష్కరించాలని సామాజిక కార్యకర్త శివచందర్ డిమాండ్
- స్పందించిన ఇంచార్జ్ ఎమ్మార్వో మధుకర్
- సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత లేకుండా చూడాలి



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ ను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు ప్రారంభించండి




- పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్
- టెండర్ ప్రక్రియలను వేగవంతం చేయండి
- ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో కలెక్టర్ సమీక్ష.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గోపీనాథ్ విజయం ఖాయం

రాష్ట్ర రాజధాని నగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో త్వరలో జరగబోయే ఉప ఎన్నికల్లో భాగంగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయం తద్యమని, ఈ విషయం ముందుగానే ఊహించిం దేనని మెదక్ జిల్లా నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకి టి సునితా లక్ష్మారెడ్డి అన్నారు..



# సమతుల ఆహారంతోనే సరైన ఆరోగ్యం

మెదక్ జిల్లా ఇన్చార్జి డిడబ్ల్యుఓ హేమ భార్గవి



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 13:** మెదక్ జిల్లా శివ్వంపేట కేంద్రం లోని స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఇన్చార్జి డిడబ్ల్యుఓ హేమ భార్గవి మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసు నుండే మంచి సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా రాబోయే తరానికి మంచి ఆరోగ్యం అంతమైన సమాజాన్ని తయారు చేసుకోవచ్చని మరియు పై ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మనం నాణ్యమైన పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉంటే ఉన్నత శిఖరాలకు ఎదుగుదామని ఈ డాక్టర్ పాల్గొని పిల్లలకు పరిశుభ్రతలపైన మరియు ఆరోగ్యం పైన అవగాహన కల్పించారు అదేవిధంగా పాఠశాల హెచ్ఎం గారు మరియు టీచర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు ఎస్సే రైటింగ్ ఉపన్యాసాలను పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన ఆకుకూరల స్టాల్లను బి డబ్ల్యు ఓ, సందర్శించి ఎవరైతే ఎక్కువ ఆకుకూరలను సేకరించి తీసుకువచ్చారు ఆ విద్యార్థులకు బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వసుమతి, సంతోష, అంగన్వాడీ టీచర్లు పిల్లలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి**



**మంథని :** మంథని పట్టణంతో పాటు మండలం లోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోమవారం పరామర్శించారు. మంథని పట్టణం పరిధిలో కాల్వ బొంద్యాలు అనారోగ్యంతో మరణించగా వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. అదేవిధంగా మంథని మండల పరిధిలోని విలోచవరం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగం శ్రీనివాస్ తండ్రి రాగం సాంబయ్య ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గద్దలపల్లి గ్రామంలో అక్కపాక గణేష్, అడ్డూరి వెంకటలక్ష్మి, చిత్తారి లక్ష్మీ, కొయ్యల శ్రీకాంత్, తోటపల్లి భూమయ్య లు ఇటీవల మరణించగా వారి గృహాలను మంత్రి శ్రీధర్ బాబు సందర్శించి వారి చిత్రపటాలకి పూలమాలవేసి నివాళులర్పించి వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు పులి రవి సోదరుడు పుల్లె సాధయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి భరోసా కల్పించారు. కాస అజయ్ ఇటీవలే ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి కింద పడి కాల్లు విరుగగా ఆయనను సైతం పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. బిట్టు పల్లి గ్రామంలో గుండేటి రాజమ్మ ఇటీవలే అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను సైతం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి భరోసా కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఆయిల్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, నాయకులు కొండా శంకర్, మంతెన సత్యం, ఎరుకల ప్రవీణ్, పెంటరి రాజు, తోకల మల్లేష్, అరెల్లి కిరణ్ గౌడ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 55**

**జగిత్యాల :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమ వారం కలెక్టరేట్ ఆడిటోరి యంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతు లను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సాను కూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపా లని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 55 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదన పు కలెక్టర్ లు బి. ఎస్ లత, బి.రాజాగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ బిఆర్ గవాయిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 13:** అక్టోబర్ 6న జస్టిస్ బి.ఆర్ గవాయ్,పై బూటితో భౌతిక దాడికి పాల్పడిన రాకేష్, కిషోర్ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన, తెలంగాణ రాష్ట్ర బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఇతర దళిత సంఘాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు కార్యకర్తలు అనేకమంది ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది,దీనికి ముఖ్య అతిథిగా డాక్టర్ జేబీ రాజు మాట్లాడుతూ,ఈ ఉద్యమాన్ని ఇక్కడతో ఆపకుండా అన్ని జిల్లాలలో ప్రజలను కదిలించాలని నాయకులు మేధావులు దళిత సంఘాల నాయకులు ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు డాక్టర్ ఏ జేమ్స్, ఆలిండియా రాష్ట్ర దళిత సేన మైనార్టీ విభాగం అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జహంగీర్ హుస్సేన్,ఆల్ ఇండియా రాష్ట్ర జంట నగరాల అధ్యక్షులు సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్, జాఫర్ పటేల్,కెవిపిఎస్ అధ్యక్షులు స్కైలా బాబు,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సిహెచ్ ఆవులయ్య,రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు డాక్టర్ ఘంటా మల్లేష్,ప్రముఖ అంబేద్కర్ రిస్ట్ వెంకట రమణ,మంత్రి చంద్రశేఖర్, ఎం అంజన్న, వి భాస్కర్,ఆర్ యం రాజు,ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన జనరల్ సెక్రెటరీ పై బాలరాజు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డాక్టరేట్ గ్రహీత ఓంప్రకాష్‌కు సన్మానించిన విజ్ఞాన్ స్కూల్ బృందం . గైనికాడి సురేష్ గౌడ్



**కల్హే ర్. 13. అక్టోబర్ ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో ని డాక్టరేట్ గ్రహీత ఓంప్రకాష్ కు సోమవారం నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ స్కూల్ కోరెస్పాండెంట్ గైనికాడి సురేష్ అధ్వారంలో ఉపాధ్యాయు బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గైనికాడి సురేష్ మాట్లాడుతూ..నారాయణఖేడ్ మారుమూల ప్రాంతం నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజానికి సేవ చేస్తున్న ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డి. ఓంప్రకాష్ కు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డుతో సత్కరించడం హర్షణీయం అన్నారు. ఓంప్రకాష్ బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలు, మానవ హక్కుల పరిరక్షణ, మరియు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో మంచి పేరు సంపాదించారన్నారు. రాబోయే రోజుల్లో సేవకార్యక్రమాలతో పాటు రాజకీయంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గీతం లో ముగిసిన టెక్ ఫెస్ట్ జోనల్స్






-ఐఐటీ బాంబే ఆధ్వర్యంలో ఆసియాలో అతి పెద్ద సాంకేతికోత్సవం

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి అక్టోబర్ 13** ఆసియాలో అతి పెద్ద సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెస్టివల్‌గా పేరుగాంచిన 'టెక్ ఫెస్ట్ ఐఐటీ బాంబే' ప్రాంతీయ రౌండ్ అయిన టెక్ ఫెస్ట్ హైదరాబాద్ జోనల్స్ 2025'ను హైదరాబాద్ లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఘనంగా నిర్వహించారు ఈఈసీఈ విభాగం, జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సాంకేతిక వేడుకలో విద్యార్థుల్లో ఆవిష్కరణ, సమస్య పరిష్కారం, సాంకేతిక నైపుణ్యాల పెంపుదల ప్రధాన లక్ష్యంగా ఏర్పాట్లు చేశారు. ఈ జోనల్ ఈవెంట్‌లో 'కోడ్‌కోడ్' (ఆన్‌లైన్ కోడింగ్ ఛాలెంజ్), 'మెష్ మెరైజ్' (లైన్ ఫాలోవర్ రోబోటిక్స్), 'కోజ్మో క్లెంచ్' (పిక్ అండ్ ప్లేస్ బాట్ కంట్రోల్ పోటీ), 'టీఎఫ్ఓ టెక్ ఫెస్ట్ ఒలింపియాడ్' (పాఠశాల విద్యార్థుల టెక్నికల్ క్విజ్) లాంటి నాలుగు ప్రధాన పోటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమం సమన్వయానికి ఆరుగురు అధ్యాపకులు, 40 మంది విద్యార్థి వాలంటీర్లు, ఇద్దరు సాంకేతిక సిబ్బంది పాల్గొన్న విద్యార్థుల సృజనాత్మకత, బృంద కృషి ప్రశంసనీయం గా నిలిచింది. విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ ఫెస్టివల్‌ను స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొ. వీ.ఆర్. శాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొ. టి. మాధవి పర్యవేక్షణలో నిర్వహించగా, అధ్యాపకులు ఎం. నరేష్‌కుమార్, బి. బాలాజీ నాయక్ సమన్వయం చేశారు. విద్యార్థి సమన్వయకర్తలు ఎం. గౌరీశంకర్, ఎ. వేణురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు వేదికగా ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు

-ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపిక పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా పటాన్ చెరు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా ఈనెల 16 నుండి 18 తేదీ వరకు జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్, కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీల ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా టీం అండర్ 14, అండర్ 17 కబడ్డీ బాలుర బాలికల ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలకు ఆతిథ్యం అందిస్తున్నామని తెలిపారు. 33 జిల్లాల నుండి 400 మంది క్రీడాకారులు, 60 మంది కోచులు, 160 మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఈ క్రీడోత్సవాలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా వాలీబాల్ కబడ్డీ అంశాలలో ఈ పోటీలు జరగనున్నాయని తెలిపారు. 40 లక్షల రూపాయలు సొంత నిధులతో క్రీడోత్సవాల నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులతోపాటు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డీఎస్పీ ప్రభాకర్, సిఐ వినాయక రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దీన్, ఎల్లయ్య, ప్రమోద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మేలుకొలుపు, పోలీస్ కళాబృందం అవగాహన.



**అల్లాదుర్గం అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. మెదక్ జిల్లా మేలుకొలుపు పోలీస్ కళాబృందం జిల్లా కార్యదర్శి సురేందర్ ఆధ్వర్యంలో సోమవారం అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ నివారణ ,సైబర్ నేరాలపై అవగాహన ,రోడ్డు భద్రత, బాల్య వివాహాల నివారణ, గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య, అధ్యాపకులు తుకారం, నరసింహారెడ్డి ,శ్యామ్ రావు, రవీందర్ ,శివకుమార్, ప్రవీణ్ కుమార్ ,తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రమకు విజయం దాసోహం

**ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ హ్యాండ్ బాల్ లో సత్తా చాటిన ఖేడ్ మైనారిటీ గురుకుల విద్యార్థులు**



**నారాయణఖేడ్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మైదానంలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లాఎస్ జి ఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడల్లో ఖేడ్ పట్టణం లోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్-19 విభాగంలో నలుగురు విద్యార్థులు ( ఇర్ఫాన్, శానవాజ్, ఆజన్, ఫయాజ్) ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని వీరు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు జిల్లా కళాశాలల ఎస్ జి ఎఫ్ ప్రధాన కార్యదర్శి గణపతి, ధన్ రాజ్ తెలిపారు. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయిన విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. శ్రమకు విజయం దాసోహం అవుతుందని పట్టుదలతో విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. విద్యార్థులు లక్ష్యం వైపే గురి ఉన్నప్పుడే విజయాలు తానంతట అవే వస్తాయని తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణ, సమయపాలన ముఖ్యమైనవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పి.ఇ.టి, పి.డి లు మరియు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.


## ఎండీ నాగిరెడ్డి ని కలిసిన మెదక్ ఆర్టీసీ నాయకులు



**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) అక్టోబర్ 13 :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి ఎస్ ఆర్టీసీ) కొత్త మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) గా సీనియర్ ఐపీఎస్ అధికారి వై.నాగిరెడ్డి సెప్టెంబర్ 29 బాధ్యతలు స్వీకరించారు. గతంలో అగ్నిమాపక శాఖ డీజీగా పనిచేసిన ఆయన, ప్రస్తుతం హైదరాబాద్ సీపీగా బదిలీ అయిన సజ్జనార్ స్థానంలో నియమితులయ్యారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి బాధ్యతల స్వీకరణ గత పదవి తెలంగాణ అగ్నిమాపక శాఖ డీజీ ప్రస్తుత పదవి: టి ఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ మునుపటి ఎండి: వీసీ సజ్జనార్, హైదరాబాద్ సీపీగా బదిలీ అయ్యారు. కాగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న నాగిరెడ్డి ఎం.డి ని కలవడానికి అవకాశం కల్పించడంతో మెదక్ జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శి ఎం. రాధకిషన్ రావు, రీజినల్ నాయకులు సంగమేశ్వర్, మెదక్ డిపో నాయకులు కొత్త రాజు, పడిగే నర్సిములు లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువా తో సన్మానించారు.

# పోస్ట్ ఒకచోట బాధ్యతలు మరోచోట విద్యార్థులకు న్యాయం జరిగేది ఎలా?

**నారాయణఖేడ్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టిన సిద్ధారెడ్డిని మరో చోట నిధులు నిర్వహిస్తున్నారని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గణపతి మాట్లాడుతూ.... పోస్ట్ ఒకచోట బాధ్యతలు మరోచోట విద్యార్థులకు న్యాయం జరిగేది ఎలా?తెలిపారు.నాగలిగిద్ద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిద్ధారెడ్డి హెచ్ఎం గా బాధ్యతలు ఇక్కడ స్వీకరించి మరోచోట విధులు నిర్వహించడం సరైంది కాదని దీనివల్ల విద్యార్థులు నష్టపోతున్నారని. తక్షణమే అధికారులు స్పందించి నాగల్ గిద్ద లో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్యాయం జరిగితే చూస్తూ




ఊరుకోలేమని, మరో పోరాటానికి సిద్ధం అవుతామని తెలిపారు. విద్యార్థులకు న్యాయం జరగాలంటే పోస్ట్ ఉన్నచోటనే విధులు నిర్వహించాలని తెలిపారు.

# ప్రమాదాలు జరిగితే కానీ స్పందించరా.

- ఎన్ఎచ్ 161 పై రోడ్డుకి ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో వాహనదారుల ఇక్కట్లు
- ప్రజావాణిలో సమస్య పరిష్కారానికై పరిసర గ్రామస్తుల ఫిర్యాదు
- ఆర్ అండ్ బి అధికారుల మొద్దు నిద్రపై ప్రయాణీకుల అసహనం
- సమస్య పరిష్కరించాలని సామాజిక కార్యకర్త శివచందర్ డిమాండ్
- స్పందించిన ఇంచార్జ్ ఎమ్మార్వో మధుకర్
- సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

**అందోలు, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):** ప్రమాదాలు జరిగితే కానీ ప్రజల సమస్యలు తమకు పట్టవు అన్నట్లుగా ఉంది ఆర్ అండ్ బి అధికారుల వ్యవహారం. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం లోని అన్నా సాగర్ నుండి దానం పల్లి వరకు గల పెద్ద చెరువు కట్ట మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 161 కి ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అటువైపుగా ప్రయాణం చేసే ప్రయాణికుల గుండెల్లో దడ పుట్టిస్తున్నాయి. దాదాపు మూడు కిలోమీటర్ల మార్గంలో ముళ్ళపొదలు రోడ్డుపైకి విస్తరించడంతో వాహనదారులు భయం గా ప్రయాణం కొనసాగిస్తున్నారు. భారీ వాహనాలు ఎదురైతే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పక్కకు ఆపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యపై పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చినా ఆర్ అండ్ బి అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇదే విషయమై సోమవారం ఆందోల్ జోగిపేట ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో పరిసర గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక కార్యకర్తలు సమస్యపై మాట్లాడుతూ.. అందోల్ జోగిపేటలో ప్రజా



ఉపయోగమైన అనేక కార్యాలయాలు ఉన్నాయని మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉన్న ఏకైక పట్టణం అందోలు-జోగిపేట అని ఇక్కడికి పరిసర గ్రామ ప్రజలు తమ పనులు చక్క పెట్టుకోవడానికి ప్రతినిత్యం వేలాదిగా తరలివస్తుంటారని, పట్టణానికి పరిసర గ్రామాల నుండి అనుసంధానంగా ఉన్న జాతీయ రహదారి 161 పై అన్నాసాగర్ వద్ద నుండి దానం పల్లి వరకు గల రోడ్డుపై పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలు ఏపుగా పెరిగి వాహనదారులకు ఇబ్బందిని కలగజేస్తున్నాయని, ఒక్కోసారి భారీ వాహనాలు ఎదురు పడితే తమ వాహనాలను నిలుపుకొని ముళ్ళ పొదల్లోకి నక్కుకొని నిలబడవలసి వస్తుందన్నారు. మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనబడడం లేదని, సూచిక బోర్డులను సైతం ముళ్ళపొదలు పూర్తిగా కప్పివేశాయని, తరచూ ఈ ప్రాంతంలో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. ఈ సమస్యపై ప్రజావాణిలో ఎమ్మార్వో గారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు రాయిని శివచందర్, గాజుల అనిల్, ఖలీల్, మల్లేశం, సత్యనారాయణ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

రాయికోడ్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) మండల ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, అనుమానితులు కాల్ చేస్తే బ్యాంకు వివరాలు, ఓటిపి, ఈ కేవైసీ అప్డేట్ వివరాలను అడిగితే చెప్పకూడదని సూచించారు. సోషల్ మీడియాలో ఆన్లైన్ ఆఫర్లని, ఏపీకే ఫైల్స్ లాంటి నకిలీ లింక్స్ ఓపెన్ చేయొద్దన్నారు. సైబర్ నేరాలు నివారణకు అప్రమత్తతే ప్రధాన ఆయుధమని అన్నారు. సైబర్



నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు వెంటనే దయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు.

## భక్తి శ్రద్ధలతో ముత్యాల పోచమ్మ విగ్రహ పున

:ప్రతిష్ఠ మహోత్సవం....





**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** పెద్ద శంకరంపేట కేంద్రంలో శ్రీ ముత్యాల పోచమ్మ విగ్రహ పున: ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు వేదమంత్రోచ్చరణల మధ్య గోపూజ వరుణయాత్ర, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహవచనం, మాతృక ,అఖండ దీపారాధన ,నవగ్రహ, చతుష్టి యోగిని, వాస్తు క్షేత్రపాలక, సర్వతోభద్ర మండప దేవత పూజలు, అవాహిక మండప దేవత హెూమాలు, అమ్మవారి విగ్రహానికి జలాది వాసం తదితర కార్యక్రమాలను వేద పండితులు మహేష్ శర్మ బృందం నిర్వాహకులు కొడగంటి ప్రసాద్ గౌడ్ దంపతులు చే భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.. మంగళవారం చండీ హెూమం బుధవారం యంత్ర విగ్రహ ప్రతిష్ఠ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు తో పాటు అన్నదానం నిర్వహించినట్లు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని నిర్వాహకులు తెలిపారు....

## సబ్ ట్రెజరీ కార్యాలయాన్నీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి.




**అల్లాదుర్గం అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. సబ్ డివిజన్ కేంద్రమైన అల్లాదుర్గంలో నూతన సబ్ ట్రెజరీ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు కంచరి బ్రహ్మం సోమవారం కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని మండలాలైన టేక్మాల్, రేగోడు, పెద్ద శంకరంపేట్, అల్లాదుర్గం మండలాల ప్రజలు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, జీతభత్యాలు, పనులకు సంబంధించి పనులు కోసం 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న మెదక్ వెళ్లవలసి వస్తుందని వ్యయ ప్రయాసలతో వారు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు, ఉమ్మడి మెదక్ జిల్లా ఉన్నప్పుడు 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న జోగుపేట ట్రెజరీ కార్యాలయం ఉండేదని, జిల్లాల పునర్విభజన లో భాగంగా మెదక్ జిల్లా ఉన్న ఈ మండలాలకు కేంద్రంగా అల్లాదుర్గంలో ప్రభుత్వం సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేసిందని దీనిలో భాగంగా సీఐ, పంచాయతీరాజ్, నీటిపారుదల, ఐసిడిఎస్, ఉద్యాన, కో-ఆపరేట్ క్లస్టర్, ఉప కొన్ని సంవత్సరాలుగా ఎస్ టి ఓ కార్యాలయం కోసం ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు కోరుతున్న ఇప్పటివరకు ఏర్పాటు కాలేదని, దీంతో పరిపాలన సౌలభ్యం, పనులలో జాప్యం, విపరీతమైన ప్రయాణ ఖర్చుల వలన ప్రజలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, వృద్ధులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వం అల్లాదుర్గంలో ఎస్టిఓ కార్యాలయం ఏర్పాటుచేసి తగు న్యాయం చేయాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 13 : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ ను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనికి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కేవలం నల్గొండ నుంచి వస్తున్న ఇసుకకు ఒక్క మెట్రిక్ టన్నుకు రవాణా చార్జి కింద 1200 చెల్లించి గ్రామ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకొని వస్తే ఇసుకను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక మాఫియాను తొలగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. మెదక్ జిల్లాకు 9 వేల పై చిలుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ప్రస్తుతం వివిధ



దశలలో ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, టి ఎస్ ఎండిసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు ప్రారంభించండి

**పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్**

**టెండర్ ప్రక్రియలను వేగవంతం చేయండి**

**ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో కలెక్టర్ సమీక్ష.**

**సంగారెడ్డి , అక్టోబర్ 13 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో రోడ్డు రవాణా సౌకర్యాలు లేని గిరిజన తండాలకు వెంటనే రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రధాన రోడ్లతో ఆ గిరిజన తండాలు అనుసంధానమయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ,ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ం జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, మట్టి రోడ్లను త్వరితగతిన మరమ్మతు చేసి, రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు కలుగ కుండా పునరుద్ధరించాలని కలెక్టర్ సూచించారు. ఎస్టీ ఎస్డిఎఫ్ నిధులు సమర్థవంతంగా వినియోగించి, రహదారి కనెక్టివిటీ కల్పించాలని అన్నారు . గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పంచాయతీరాజ్ విభాగం నుండి మంజూరైన రహదారుల పనులకు




టెండర్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పాడైపోయిన రోడ్లు ,కల్వర్ట్స్ లకు ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు తీసుకుని తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను కూడా సమీక్షించారు. గిరిజన తండాలకు రహదారి కనెక్టివిటీ, అన్ని ప్రధాన తండాలలో రహదారులు అందుబాటులోకి వచ్చేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న రోడ్ పనులపై వివరాలను అధికారులు సమర్పించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్, గిరిజన సంక్షేమ విభాగాధిపతులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి 38 దరఖాస్తులు

**సంగారెడ్డి , అక్టోబర్ 13 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 38 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు . అలాగే ప్రజల



ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి సారించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల కు మైక్ సెట్ అందించిన హరీష్ గౌడ్



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 13:** ముత్తాయికోట గ్రామస్తులైన పొడ్చన్ పల్లి హరీష్ గౌడ్ ప్రాథమిక పాఠశాల మద్దుల్వాయి కి మైక్ సెట్ ను మండల విద్యాధికారి ఎన్. మధుమోహన్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందరాం రఘుబాబు, ఉపాధ్యాయ బృందం సంతోషి కుమారి ,శిరీష మేడం తదితరులు పాల్గొన్నారు.


## ఘనపూర్ ప్రాజెక్టు వద్ద చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు



**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 13:** ఘనపూర్ ఆనకట్ట దిగువభాగంలో మంజీరా నదిలో చేపల వేటకు వెళ్లి నదిలో పడి యువకుడు గల్లంతైన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. కొల్చారం పోలీసులు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన బుడ్డెన్నోళ్ల సురేష్ (23) సోమవారం సాయంత్రం మంజీరా ప్రవాహం తగ్గడంతో ఆనకట్ట దిగువ భాగంలోని నది పాయలో చేపలు పట్టడానికి వెళ్ళాడు. అదుపుతప్పి నది లో పడి గల్లంతయ్యాడు. వెంటనే సమాచారాన్ని స్థానిక జాలర్లు కొల్చారం పోలీసులకు అందించడంతో కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొయినోద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని ఎన్డిఆర్ఎఫ్ బృందాలను పిలిపించి యువకుని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ఎమ్మెల్యే సంజీవరెడ్డి కుమారుని ఎంగేజ్మెంట్ లో మాజీ మంత్రి హరీష్ రావు

**నారాయణఖేడ్ అక్టోబర్ 13 ప్రజాజ్యోతి సంగారెడ్డి జిల్లా** నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కుమారుని ఎంగేజ్మెంట్ కార్యక్రమం హైదరాబాద్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని నూతన దంపతులకు ఆశీర్వదించారు. అదేవిధంగా టిఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకులు మోహిద్ ఖాన్ సైతం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి బంధువులు పలువురు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గోపీనాథ్ విజయం ఖాయం

**నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 13:** రాష్ట్ర రాజధాని నగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో త్వరలో జరగబోయే ఉప ఎన్నికల్లో భాగంగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయం తధ్యమని,ఈ విషయం ముందుగానే ఊహించిం దేనని మెదక్ జిల్లా నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకి టి సునితా లక్ష్మారెడ్డి అన్నారు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు తమ నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నేతలు,నాయకులు, కార్యకర్తల తో, కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మాగంటి సునీత గోపీనాథ్ విజయం కోసం తప్పకుండా శ్రమించి పని చేస్తామని సునీత లక్ష్మారెడ్డి అన్నారు, దివంగత శాసనసభ్యులు గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రతినిత్యం ప్రజలతో కలిసి ఉండి అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల సంక్షేమం కోసం అహర్నలు కృషి చేశారని సునీత లక్ష్మారెడ్డి గుర్తు చేశారు, పది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలే చాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపిస్తాయని ఆమె అన్నారు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, దిశా నిర్దేశాలను తప్పకుండా పాటిస్తూ జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత గోపీనాథ్ విజయం కోసం శ్రమిస్తామన్నారు, కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును ప్రతి ఇంటికి తప్పకుండా పంపిణీ చేస్తామని అన్నారు,సునీత లక్ష్మారెడ్డి వెంట మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, జెడ్పి మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు వై, రమణ గౌడ్, చంద్రశేఖర్, భూపాల్ రెడ్డి, ముఖ్య నాయకులు, మధుసూదన్రెడ్డి, గౌర్రె వెంకట్ రెడ్డి, సత్యం గౌడ్, నాగరాజు, తదితరులు ఉన్నారు,

# సమాచార హక్కు చట్టంలో పారదర్శకత,జవాబుదారీతనం ఆవశ్యకం

**పి .ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్**

**కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం**

**వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు**



**సంగారెడ్డి , అక్టోబర్ 13 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా ం- జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారులతో సమాచార హక్కు చట్టం - 2005పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు ప్రతి సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకమని, సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అధికారులు వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారుల వివరాలతో బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ చట్టం అమలు ద్వారా పని సామర్థ్యం పెరుగుతుందని, దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా అందించాలని తెలిపారు. ఈ చట్టంలో పొందుపర్చిన మినహాయింపులు తప్ప మిగతా అన్ని విషయాల్లో ప్రజలు కోరిన సమాచారాన్ని చట్టం ప్రకారం అందించాలి. సమాచార హక్కు చట్టం 2005 ద్వారా సామాన్య ప్రజలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారం తెలుసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. ఈ చట్టం కింద వచ్చినా ఈ చట్టం కింద వచ్చిన దరఖాస్తులను నిర్మిత గడువు లోగా సమాచారం అర్జీదారులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలోు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి




**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 13:** శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమ్మకమైన సమాచారం ఆధారంగా పంబండ గ్రామానికి చెందిన తాటికొండ శేఖర్ గౌడ్ తన పౌల్ట్రీ ఫారం పక్కన ఉన్న ఇంటిలో అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వచేసి ఉంచినట్లు తెలుసుకొని దీనిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు వెంటనే దాడి నిర్వహించారు. దాడి సమయంలో మొత్తం 12 పీడీఎస్ బియ్యపు సంచులు స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసిన బియ్యాన్ని శివ్వంపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు, ఎస్సై మహిపాల్ రెడ్డి కేసు నమోదు చేశారు,ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ , ,జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా నిల్వ లేదా విక్రయాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తప్పవని అన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడకూడదని, ఇలాంటి ఘటనల గురించి ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని తెలిపారు.

## జిల్లా డిసిసి అధ్యక్ష నియామకం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణలో ఎంపీ ఎమ్మెల్యే సమీక్ష నేడే

**నారాయణఖేడ్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష నియామకం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ పాల్గొంటున్నారని, వారి కార్యాలయం సిబ్బంది తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడానికి అనుసరించాల్సిన వ్యూహాల గురించి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ సజరిట లైత్ ప్లాంగ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష నియామకం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ ఉంటుందన్నారు. ఈరోజు మంగళవారం ఉదయం 11 గంటలకు నారాయణఖేడ్ పట్టణంలోని సాయి బాబా ఫంక్షన్ హాల్ లో నారాయణాఖేడ్ బ్లాక్ (ఎ) నారాయణాఖేడ్, మనూర్, నగల్ గిద్ద, నిజాంపేట్ 4 మండలాలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశం, మధ్యాహ్నం 2 గంటలకు కంగ్టి బ్లాక్(బి) కంగ్టి,సిర్గాపూర,కల్హేర్ 3 మండలాలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశం కు హాజరవ్వాలనితెలిపారు. ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ వార్డు సభ్యులు, బీసీ సెల్ ఎస్సీ సెల్ ఎస్టి సేల్ మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగ తెలిపారు.

## మహిళ హత్య పై ఎస్పీ సీరియస్

**నిందితులను పట్టుకోవాలి**

**ఏడుపాయలలొ సంఘటన స్థలాన్ని సందర్శించిన**

**జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు**



**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 13 :** కోల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడుపాయల వద్ద మొదటి వంతెన సమీపంలోని వెంచర్లో జరిగిన మహిళా హత్య సంఘటన స్థలాన్ని సోమవారం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు స్వయంగా పరిశీలించారు.జిల్లా ఎస్పీ ఈ ఘటనపై మాట్లాడుతూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, హత్య చేసిన నిందితులను గుర్తించి పట్టుకునేందుకు వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్బంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, కూల్చారం ఎసై మోహినొద్దీన్ సిబ్బంది ఉన్నారు.